# అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ విజేతకు మంత్రి సుభాష్ ప్రశంసలు

**- భారతదేశం కీర్తి నిలిపావంటూ కితాబు**



**రామచంద్రపురం, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో మూడు పతకాలు సాధించిన నిహారిక ను రాష్ట్ర కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ అభినందించారు. ఇటీవల ఢిల్లీలో జరిగిన అంతర్జాతీయ కిక్ బాక్సింగ్ పోటీల్లో రామచంద్రపురం పట్టణానికి చెందిన కారుమూరి నిహారిక అత్యంత ప్రతిభ చూపించి ప్రథమ స్థానంలో రెండు బంగారు పతకాలు, ఒక వెండి పతకం సాధించి భారతీయ పతాకాన్ని రెపరెపలాడించింది. కొన్ని రోజుల క్రితం జాతీయస్థాయి బాక్సింగ్ పోటీలకు సన్నద్ధమవుతున్న నిహారిక ఆర్థిక పరిస్థితి తెలుసుకొని కిక్ బాక్సింగ్ శిక్షణకు అవసరమయ్యే కోచింగ్ కిట్టు కోసం మంత్రి సుభాష్ రూ.30 వేలు ఆర్థిక సహాయం అందించి, ఆశీర్వదించి, ప్రోత్సహించిన సంగతి తెలిసిందే. మంత్రి సుభాష్ మంచి మనసుతో ఇచ్చిన ఆర్థిక సహాయం, ఆశీస్సులుతో పాటు, క్రీడాకారిణి నిహారిక పట్టుదల, క్రీడా స్ఫూర్తి మూడు పతకాలు సాధనకు దోహదపడ్డాయి. గెలిచిన పతకాలతో నిహారిక శనివారం రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్ నివాసం వద్దకు వచ్చి ఆశీస్సులు తీసుకుని, తన ఆనందాన్ని మంత్రి సుభాష్‌తో పంచుకుంది. ఈ సందర్భంగా మంత్రి సుభాష్ నిహారికను అభినందించారు. రామచంద్రపురం పేరు ప్రఖ్యాతులు అంతర్జాతీయ స్థాయిలో నిలబెట్టావ్ అంటూ ప్రశంసల జల్లు కురిపించారు. భవిష్యత్తులో దేశం కోసం మరిన్ని పతకాలు సాధించాలని, భవిష్యత్తు కార్య సాధనలో తన సహకారం ఎప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు. మంత్రి సుభాష్ ప్రోత్సాహం, సహకారం పట్ల నిహారిక కుటుంబ సభ్యులు ప్రజలు ఆనందం వ్యక్తం చేశారు.


18వ

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

కాకినాడ జిల్లా | తూర్పుగోదావరి జిల్లా

కోనసీమ జిల్లా | అల్లూరి సీతారామరాజు జిల్లా

ఆదివారం,9 ఫిబ్రవరి 2025




## అత్యంత వైభవంగా

# శ్రీలక్ష్మి నరసింహస్వామివారి కళ్యాణం











**అమలాపురం,మేజర్‌న్యూస్ :**

డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా సఖినేటి పల్లి మండలం అంతర్వేది గ్రామంలో వేంచేసియు న్న శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి దేవస్థాన ప్రాంగణంలో శుక్రవారం రాత్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి వార్షిక దివ్య తిరు కల్యాణ మహోత్సవం నేత్రపర్వంగా అత్యంత వైభవంగా ప్రభుత్వ పరంగా నిర్వహించారు. దేదీప్యమానంగా శుక్ర వారం రాత్రి అంతర్వేది క్షేత్రంలో కళ్యాణ వేడు కలు కన్నుల పండుగగా నిర్వ హించడం జరిగింది. అనాదిగా వస్తున్న సాంప్ర దాయం ప్రకారం పశ్చిమ గోదావరి జిల్లా మొగల్తూరుకు చెందిన ఆలయ స్థాపకుల కుటుంబ సభ్యులు రాజా కలిదిండి కుమార రామగోపాల రాజా బహుదూర్ వారు శ్రీవారి తరుపున మరియు అర్చక స్వాములు అమ్మవారి తరుపున వివాహకర్తలుగా వ్యవహరించి ముందుగా స్వామివారిని తదుపరి అమ్మవారిని వేద పండితుల, అర్చకుల మంత్రోచ్చారణల నడుమ అర్చకులు వేరువేరుగా పల్లకీలలో కళ్యాణ మండపానికి తీసుకుని వచ్చారు. శుక్రవారం రాత్రి 12:55 నిమిషాలకు మృగశిర నక్షత్ర యుక్త వృశ్చిక లగ్నమందు శ్రీ స్వామి వారి కళ్యాణం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా నిర్వహించారు. అంతకుముందు సాయంత్రం నాలుగు గంటలకు శ్రీపంచముఖఆంజనేయస్వామివాహనంపై గ్రామోత్సవం ,రాత్రి 8గంటలకు కంచు గరుడ వాహనంపై గ్రామోత్సవం ఊరేగింపు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. తదుపరి అగ్నికుల క్షత్రియుల ఆధ్వర్యంలో గరుడ వాహనంపై శ్రీ స్వామివారిని మాడ వీధుల ద్వారా ఊరేగించి కళ్యాణ మండపానికి తీసుకుని వచ్చారు. కళ్యాణోత్సవానికి ముందుగా హాజరైన కార్మికశాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్, స్థానిక శాసన సభ్యులు దేవ వరప్రసాద్, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ ఆర్.మహేష్ కుమార్, కోనసీమ జిల్లా జాయింట్ కలెక్టర్ టి.నిషాంతి, జిల్లా ఎస్పీ బి.కృష్ణారావు, దేవాదాయ శాఖ రీజనల్ జాయింట్ కమిషనర్ రమేష్ రాజు, అంతర్వేది శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఉత్సవ కమిటీ సభ్యులు తదితరులు స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు.

స్వామివారి కళ్యాణోత్సవం నయనానందకరంగా సాగింది. సుముహూర్త సమయంలో జీలకర్ర బెల్లం మిశ్రమం శిరస్సుపై ఉంచడం,మాంగల్య ధారణ, తలంబ్రాల ఘట్టాలు ఆద్యంతం ఆహుతులైన భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ మాత్యులు వాసంశెట్టి సుభాష్ జిల్లాకలెక్టర్ ఆర్.మహేష్ కుమార్ దంపతులు, జేసీ టి.నిషాంతి,రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్, ఎస్పీ బి.కృష్ణారావు దంపతులు, ఆలయ చైర్మన్ కలిదిండి కుమార రామగోపాల రాజా బహద్దూర్, ఆర్డీఓ ఉత్సవ కమిటీ చైర్మన్ కే.మాధవి, కొత్తపేట ఆర్డిఓ పి.శ్రీకర్, ఆలయ ఈవో సత్యనారాయణ కల్యాణోత్సవంలో పాల్గొన్నారు.

## పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గంలో భారీ మెజారిటీతో ఇవ్వాలి

**- ఈతకోట ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే సత్యానందరావు**



**రావులపాలెం, మేజర్ న్యూస్ :** ఈ నెల 27న జరుగనున్న ఉమ్మడి గోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తపేట నియోజకవర్గం నుండి భారీ మెజారిటీ ఇవ్వాలని స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. రావులపాలెం మండలం ఈతకోట గ్రామంలో జరిగిన ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచార కార్యక్ర మంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా సత్యానందరావు మాట్లాడుతూ పట్టభద్రులంతా ఎన్డీయే కూటమి అభ్యర్థికి పట్టంకట్టాలని కోరారు. గ్రామంలో పట్టభద్రులను కలసి తమ ఓట్ల ను పేరాబత్తుల రాజశేఖరంకు మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని అభ్యర్థించారు. కూటమి నాయకులంతా కలసికట్టుగా పని చేసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశించిన విధంగా పేరాబత్తుల రాజశేఖరాన్ని భారీ మెజారిటీతో గెలిపించాలని సత్యానందరావు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలో బెండపూడి పాఠశాలకు అరుదైన గౌరవం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా బెండపూడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రాష్ట్ర స్థాయి విద్యా, వైజ్ఞానిక ప్రదర్శనలో అరుదైన గౌరవం దక్కించుకుంది. ఈ పాఠశాలకు చెందిన పదవ తరగతి విద్యార్థి కె.బలరాం శివ రూపొందించిన సోలార్ ప్యానెల్స్ ఫర్ క్రాప్ ప్రాజెక్టు గణతంత్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన రాష్ట్ర స్థాయి ఎగ్జిబిషన్‌లో ప్రథమ స్థానం పొంది, జాతీయ స్థాయికి ఎంపికైన నేపథ్యంలో రాష్ట్ర గవర్నర్ షేక్ నజీర్ ఎట్ ది హోం విందుకు శివను ఆహ్వానించారు. ఇది తమ పాఠశాలకు చెందిన గౌరవం భావించి ప్రధానోపాధ్యాయులు నాగం కృష్ణమూర్తి మరియు పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాఠశాల గైడ్ టీచర్స్ కె.సత్యశ్రీ, ఐ.భారతి, డి.నాగజ్యోతి, సి.హెచ్.రూప నాగవతిలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ తమ విద్యార్థి సాదించిన విజయాలు పట్ల హర్షం వెలిబుచ్చారు. భవిష్యత్తులో తమ విద్యార్థులు మరెన్నో ఉన్నతమైన ప్రాజెక్టులు రూపొం దించి పాఠశాల కీర్తి ప్రతిష్టలు ఇనుమడింప జేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు.

## శాంతినగర్‌లో ఆధార్ సేవలు



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** రాజవొమ్మంగి పంచాయతీకి చెంది శాంతినగర్‌లో శనివారంఆధార్ క్యాంప్ నిర్వహించడం జరిగిందని 72వ బూతు ఇన్చార్జ్ అద్దేపల్లి చిన్నారావు తెలిపారు.మండల టీడీపీ అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు అధ్వర్యంలోశాంతినగర్ లో ఆధార్ క్యాంపుపెట్టడం వలన గ్రామానికి చెందిన చిన్నారులు పెద్దలు ఆధార్ సేవలు వినియోగించుకున్నట్లు పెద్దిరాజు, చిన్నారావు తెలిపారు.

## స్టెమీ వైద్యంతో మన గుండెకు భరోసా...

**- రూ. 45వేల విలువగల ఇంజక్షన్ ప్రభుత్వాసుపత్రుల్లో ఉచితం**

**- పిఠాపురం ప్రభుత్వాసుపత్రి వైద్యులు పి. సుజాత**



**పిఠాపురం, మేజర్ న్యూస్ :** స్టెమి వైద్యంతో మన గుండెకు భరోసా లభిస్తుందని, గుండెకు సంబంధించిన వ్యాధిగ్రస్తులకు సర్వత్రా వైద్య సేవలు అందిస్తున్నట్టు పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి సూపర్డెంట్ డాక్టర్ సుజాత అన్నారు. స్థానిక కమ్యూనిటీ హెల్త్ సెంటర్ నందు ఇతర వైద్యులతో కలిసి... గుండె సంబంధిత వ్యాధులపై మరియు గుండె కు భరోసా అమలు తీరుపై సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ పి సుజాత మాట్లాడుతూ... చాతిలో నొప్పి, ఎడమ భుజం లాగడం, అకస్మాత్తుగా ఆయాసం రావడం తదితర లక్షణాలు కనిపిస్తే గంటల వ్యవధిలో సమీప సిహెచ్ లకు, జిల్లా ఆసుపత్రులకు వెళ్లి చికిత్స చేయించుకోవాలన్నారు. రోగుల ఆరోగ్య స్థితి మెరుగుకు వైద్యుల సిఫార్సుతో రూ. 45 వేల రూపాయల విలువైన ఇంజక్షన్లు ఉచితంగా వేసే సదుపాయం మన ప్రభుత్వ ఆసుపత్రులలో ఉందన్నారు. ఆ తరువాత మెరుగైన వైద్య సేవల కోసం ఎన్టీఆర్ వైద్య సేవ ద్వారా గుర్తింపు పొందిన ఆసుపత్రులకు తరలిస్తున్నారని తెలిపారు. కాబట్టి ప్రతి ఒక్కరు గుండె సంబంధిత వ్యాధులపై అవగాహన కలిగి ఉండాలని పైన తెలిపిన ఎటువంటి లక్షణాలు కనిపించినా అశ్రద్ధ చేయవద్దని సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు బొజ్జా కుమార్ బాబు, వేణుం సురేష్, పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రి వైద్యులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## పంచాయతీ కార్యదర్శిని సత్కరించిన మండల ఎంపీడీఓ



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా తొండంగి మండలం జిల్లా పరిషత్ సిఇఒ వివిఎస్ లక్ష్మణరావు తొండంగి మండల పర్యవేక్షణలో సందర్భంగా బెండపూడి గ్రామ పంచాయతీ పర్యవేక్షణలో అక్కడ పారిశుధ్య నిర్వహణ చాలా బాగుంది అని గ్రామ పంచాయతీ కార్యదర్శి అయిన మధు శేఖర్‌ని అభినందించి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి స్థానిక మండల ఎంఎ డిఓ బి.రాజేశ్వరరావు, ఈఓపీఆర్ మార్కండేశ్వరావు తదిత రులు పాల్గొన్నారు. మధుశేఖర్‌ని సత్కరించిన సందర్భంగా గ్రామ పెద్దలు మరియు గ్రామ సచివాలయ సిబ్బంది హర్షం వ్యక్తం చేశారు.

## కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం



**కాకినాడ :** కాకినాడ స్మార్ట్ సిటీ ప్రెస్‌క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు శనివారం ప్రమాణ స్వీకారం చేశారు. గురువారం జరిగిన ఎన్నికల్లో 12 మందితో నూతన కార్యవర్గం ఎంపికైన సంగతి తెలిసిందే. భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా సర్పవరం శ్రీ భావనారాయణ స్వామివారి ఆలయంలో గవర్నింగ్ బాడీ సభ్యులు స్వాతిప్రసాద్, అంజిబాబు, సాయినాద్ తదితరులు పర్యవేక్షణలో నూతన అధ్యక్షుడు ఆర్వీ. రాజేష్ (ఐ. న్యూస్), కార్యదర్శి డి.మోహన్ (సిటీ కేబుల్), కోశాధికారి పి.చైతన్య (10టీవీ), ఉపాధ్యక్షులు సిహెచ్.ఎస్.పళ్లంరాజు (ఆంధ్రప్రభ), వి.గోపీనాథ్ (ఎస్వీవి), జాయింట్ సెక్రటరీ ఎస్కే.చిష్టి (కెసిసి న్యూస్), డి.ఏడుకొండలు (పెన్ పవర్), కార్యవర్గ సభ్యులు గుండు శ్రీనివాసరావు (హెచ్‌ఎమ్ టీవీ), ఆకెళ్ళ శ్రీనివాస్ (గ్రేటర్ న్యూస్), ఎంవీ. రమణ (సాక్షి టీవీ), అనసూరి సూర్యనారాయణ (టీవీ-9), ఎమ్.సత్యసాయి కిషోర్ (99టీవీ), కె.మహాలక్ష్మి (నందిని) (బిఆర్కే టీవీ) క్లబ్ నియమ నిబంధనలకు కట్టుబడి ఉంటామని ప్రమాణ స్వీకారం చేసి ప్రమాణ పత్రం సమర్పించారు. నూతన కార్యవర్గానికి ఆలయ కార్యనిర్వహణాధికారి మాచిరాజు లక్ష్మీనారాయణ, పుల్లా శ్రీరాములు ఆధ్వర్యంలో స్వామివారి దర్శనం చేసుకొని వేదపండితుల ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం గవర్నింగ్ బాడీ సభ్యులు నూతన కార్యవర్గ సభ్యులను ఘనంగా సన్మానించారు.

## ముద్రగడ నివాసంలో మాజీ ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి కామెంట్స్




**- ముద్రగడ ఇంటిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం**

**- పవన్ కళ్యాణ్ నోరు మెదపకపోవడం దారుణం**

**- చంద్రబాబు మైకం నుండి పవన్ కళ్యాణ్ బయటకు రావాలి**

**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** ముద్రగడ ఇంటిపై దాడి జరిగినప్పటికీ పోలీసులు ప్రేక్షక పాత్ర వహించడం దారుణమని తక్షణమే డిజిపి స్పందించి ఈ ఘటన లో పూర్తిస్థాయిలో విచారణ చేయించాలని జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. పవన్ కళ్యాణ్ ఎంపీడీవో మీద దాడి జరిగితే తక్షణమే స్పందించిన పవన్ కళ్యాణ్ ఒక క్యాబినెట్ హోదా, ఎంపీ హోదా, సమాజంలో రాజకీయాలకు నీతి నిజాయితీకి నేటికీ నిలువెత్తు నిదర్శనంగా ఉన్న వ్యక్తి ముద్రగడపై దాడి జరిగినప్పటికీ పవన్ కళ్యాణ్ నోరు మెదపకుండా మౌనం వహించడం మంచిది కాదని తక్షణమే చంద్రబాబు పవన్ కళ్యాణ్ బాధ్యత వహించాలన్నారు. రాజకీయాల్లో పదవులు శాశ్వతం కాదని అధికారం ఉన్నంత మాత్రాన కూటమి నేతలు ప్రతిపక్ష నేతలపై దాడులు చేయడం పై మండిపడ్డారు. ముద్రగడ లాంటి వ్యక్తికే రక్షణ లేకుండా పోయిందని పోలీసులు కూడా ముద్రగడకు రక్షణ కల్పించవలసినప్పటికీ కనీసం ఎటువంటి ఏర్పాట్లు చేయకుండా ముద్రగడ పై దాడి జరిగినప్పటికీ ప్రభుత్వం వ్యవహరిస్తున్న వైఖరి సరికాదని తక్షణమే ఘటనపై పూర్తిస్థాయిలో విచారణ చేసి దీని వెనక ఉన్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని జగ్గిరెడ్డి డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి నాయకులు గొల్లపల్లి డేవిడ్ రాజ్,ఎంపీపీ మార్గాని గంగాధర్,జడ్పీటీసీ బోనం సాయిబాబా, కర్రి నాగిరెడ్డి, మట్టా బాబ్జీ, పెదపూడి బాపిరాజు, మట్టా మురళి,తదితరులు పాల్గొన్నారు.

## ఇద్దరు గ్రామ సర్వేయర్ల , 12 మంది డిప్యూటీ తాహాసిల్దార్లు / మండల సర్వేయర్లకు షో కాజ్ నోటీసు జారీ

**- విధి నిర్వహణలో సమయ పాలన పాటించాలి**

**- జవాబుదారీతనం ఉండాలి - కలెక్టర్ ప్రశాంతి**



**రాజమహేంద్రవరం, మేజర్ న్యూస్ :** క్షేత్ర స్థాయిలో రీ సర్వే ప్రక్రియను నిర్దుష్టమైన మార్గదర్శకాలను అనుసరించి నిర్ణీత సమయంలో పూర్తి చెయ్యాల్సి ఉంటుందని, అందులో భాగంగా నిర్లక్ష్యం వహించిన అధికారులకు సిబ్బందికి షో కాజ్ నోటీసులు జారీ చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి శనివారం ఒక ప్రకటనలో తెలియ చేశారు.

**-ఇద్దరు గ్రామ సర్వేయర్లు కి షో కాజ్ నోటీసు జారీ :** నిబంధనలు అనుసరించి సచివాలయం సర్వీసెస్ స్టేటస్ రిపోర్ట్‌ను ధృవీకరించిన తర్వాత, నిర్దిష్ట గ్రామ సర్వేయర్లు తమ విధులను సమర్థవంతంగా నిర్వర్తించడం లేదని జిల్లా యంత్రాంగం దృష్టికి రావడం జరిగిందన్నారు. అధికారిక విధులను నిర్వర్తించడంలో మీ నిర్లక్ష్యం మరియు ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించడంలో వైఫల్యం వలన జిల్లా పరిపాలనకు ఇబ్బందికరమైన పరిస్థితికి దారితీసిందన్నారు. వీటిపై వివరణ ఇవ్వాలని రాజానగరం మండలం యర్రంపాలెం గ్రామ సర్వేయర్ వి.రమేష్ కుమార్ లాగిన్‌లో ఐదు పౌర సేవలు, కానవరం గ్రామ సర్వేయర్ వై.గంగరాజు, లాగిన్‌లో నాలుగు పెండింగ్‌లో ఉండడం వల్ల జిల్లా మొత్తం పురోగతిపై ప్రభావం చూపిందన్నారు. ఈ నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్‌కి లోబడి వివరణను సమర్పించ వలసిందిగా ఆదేశించడం జరిగిందని తెలిపారు.

**-డిప్యూటీ తహసీల్దార్‌లు/మండల సర్వేయర్లుకు షో కాజ్ నోటీస్ :** పెరవలి , గోపాలపురం , రాజమహేంద్రవరం రూరల్ , చాగల్లు , గోకవరం , కడియం, దేవరపల్లి, నల్లజర్ల, బిక్కవోలు, కోరుకొండ, సీతానగరం, రాజానగరంలకి చెందిన 12 మంది మండల సర్వేయర్ లు , డిప్యూటీ తహసీల్దార్ లు బాధ్యతాయుతమైన అధికారులుగా, మీ విధులు బాధ్యతలు నిర్వహించడంలో విఫలమై నా మీరు మీ చట్టబద్ధతను అమలు చేయడంలో విఫలమయ్యారు మరియు రీసర్వే సమస్యల పరిష్కారానికి సంబంధించి జిల్లా కలెక్టర్ , ఉన్నతాధికారుల సూచనలను పాటించక పోవడం, విధులకు సమర్థవంతంగా నిర్వహించక పోవడం మీ నిర్లక్ష్యం మరియు బాధ్యతారాహిత్యాన్ని చూపుతోందని కలెక్టు పేర్కొనడం జరిగింది. ఆంధ్ర ప్రదేశ్ సివిల్ సర్వీసెస్ రూల్స్ ని విధివిధానాల ఉల్లంఘన మరియు ఉన్నత అధికారుల ఆదేశాలను పాటించనందుకు మీపై క్రమశిక్షణా చర్య ఎందుకు తీసుకోకూడదో వివరిస్తూ, వ్రాతపూర్వక వివరణను సమర్పించవలసిందిగా షో కాజ్ నోటీసు జారీ చేసినట్లు తెలిపారు.

## జోరుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం



**ఎటపాక, మేజర్ న్యూస్ :** రంపచోడవరం నియోజకవర్గం ఎటపాక మండలం ఎటపాక గ్రామంలో రంపచోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే మిరియాల శిరీష దేవి భాస్కర్ ఆదేశాల మేరకు తూర్పు పశ్చిమగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు.

ఎటపాకలోని 30 మంది ఓటర్‌లను కలిసి మీ అమూల్యమైన ఓటు ఎన్డీఏ కూటమి బలపరుస్తున్న పేరబత్తుల రాజశేఖర్‌కి మీ మొదటి ప్రాధాన్యత నెంబర్ వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పాటి చలపతిరావు, రంపచోడవరం నియోజకవర్గం ఎమ్మెల్సీ ఏసీ బాచినేని శ్రీకాంత్, జిల్లా తెలుగు యువత నాయకులు పాటి సంపత్, వార్డ్ మెంబర్ అలవాల వెంకట్రావు, మాజీ జెడ్పిటిసి గొడేటి రవికుమార్, సరిహద్దు సత్యనారాయణ, దుద్దుకురు రాము, పాలడుగు నవీన్, ఇలాసాగరపు. నరేష్, గజ్జెల సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## నవోదయ ప్రవేశ పరీక్షను పర్యవేక్షించిన తహశీల్దార్



**పెద్దాపురం, మేజర్ న్యూస్ :** పెద్దాపురం జవహర్ నవోదయ విద్యాలయ 9, 11 తరగతులలో ప్రవేశ పరీక్షను శనివారం నిర్వహిం చారు. పెద్దాపురం తహశీల్దార్ సిహెచ్.వెంకటలక్ష్మి పట్టణంలో పరీక్షా కేంద్రాలను పరిశీలించారు. దీనిలో భాగంగా పెద్దాపురం పట్టణంలో నవో దయ, జిజిహెచ్, జెఎన్ఎం, సాగర్, ఆదిత్య, ప్రతిభ, లెమ్స్, నారాయణ స్కూల్స్‌లలో ఈ పరీక్షలు నిర్వహించారు. పట్టణంలో 8 పరీక్షా కేంద్రాలలో ఈ పరీక్షలు నిర్వహించారు. వీఆర్వోలు కిరణ్, గంగాధర్ తదితరులు ఆమె వెంట ఉన్నారు.

## శ్రీ సత్య దేవుని దర్శించుకున్న ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన అన్నవరం శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామివారి దర్శనార్థం ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప వారి సతీమణితో స్వామివారి సన్నిధికి విచ్చేశారు. ముందుగా ఆలయ అధికారులు దేవస్థానం ఈవో వి.సుబ్బారావు ఘన స్వాగతం పలికారు. అనంతరం శ్రీ స్వామి, అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. దర్శనానంతరం వేద పండితుల వేద ఆశీర్వచనం అందించుగా దేవస్థానం ఈవో శ్రీ స్వామివారి ప్రసాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు పాల్గొన్నారు.

# విచారణ చేయకుండా ఫుడ్ పాయిజన్ జరగలేదని ఎలా చెప్తారు?

**- అస్వస్థతతో ఇంకా ఆస్పత్రిలో చేరుతున్న విద్యార్థినిలు**

**- బాధ్యులపై చర్యలకు సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్**





**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** వై.రామవరం మండలం తోటకూరపాలెం కేజీబీవీ స్కూల్‌లో అస్వస్థతకు గురైన విద్యార్థినిలు పట్ల తప్పుడు ఆరోపణలు చేయడం సరికాదని సిపిఎం పార్టీ నాయకులు విమర్శించారు. క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టకుండా ఫుడ్ పాయిజన్ జరగలేదని జిల్లా అధికారులు చెప్పడం దారుణమన్నారు. స్వయంగా జిల్లా కలెక్టర్ అస్వస్థతకు గురైన విద్యార్థినిలను జరిగిన విషయం అడిగి తెలుసుకోవాలని సిపిఎం నాయకులు విజ్ఞప్తి చేశారు. ప్రాణాలు పోతే తప్ప అధికారులు నిజనిర్ధారణ చేయరా? అని వారు మండిపడ్డారు. ఈ విషయంలో తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను వారు కోరారు. వై.రామవరం మండలం తోటకూరపాలెం కేజీబీవీ స్కూల్ లో అస్వస్థతకు గురైన గిరిజన బాలికల ఆరోగ్యం పట్ల జిల్లా కలెక్టర్ శ్రద్ధ తీసుకోవాలని సీపీఎం పార్టీ రంపచోడవరం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మట్ల వాణిశ్రీ, జిల్లా కమిటీ సభ్యులు కంభం శాంతిరాజు సీపీఎం పార్టీ తరపున డిమాండ్ చేసారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బుధవారం ఉదయం ఆ పాఠశాలలో విద్యార్థినులకు పెట్టిన టిఫిన్, అదే రోజు రాత్రి పెట్టిన బీట్రూట్ కూర ఉడకకపోవడం కారణంగా 14 మంది విద్యార్థినిలు వాంతులు విరోచనాలతో ఫుడ్ పాయిజన్ అయ్యి చవిటిదిబ్బలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో చేరారన్నారు. కాగా వైద్యం నిమిత్తం ఆస్పత్రికి తరలించిన విషయం జిల్లా కలెక్టర్‌కు తప్పుడు సమాచారం కేజీబీవీ సిబ్బంది, మెడికల్ సిబ్బంది చెప్పడంతో ఫుడ్ పాయిజన్ కాలేదని నిర్ధారించి జిల్లా కలెక్టర్ పత్రిక ప్రకటన ఇవ్వడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఫుడ్ పాయిజన్ కాకపోతే 14 మంది బాలికలు వాంతులు విరోచనాలతో అస్వస్థతకు ఎందుకు గురయ్యారో కేజీబీవీ లో చదువుతున్న బాలికలతో జిల్లా కలెక్టర్ నేరుగా విచారణ చేసి నిర్ధారించాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేసారు. ఇప్పటికే 9వ తరగతి చదువుతున్న ఒక విద్యార్థినిని రాజమండ్రి హాస్పటల్లో ఐసీఈలో పెట్టి చికిత్స ఎందుకు అందిస్తున్నారని ప్రశ్నించారు. నిన్నటి వరకు 14 మంది బాలికలకు చవిటి దిబ్బలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో తక్షణ వైద్యం అందించి మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా హాస్పిటల్‌కి ఎందుకు రిఫర్ చేశారో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.

కాగా శనివారం ఇద్దరు బాలికలు వాంతులు విరోచనాలతో చవిటి దిబ్బలు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎందుకు జాయిన్ అయ్యారో జిల్లా కలెక్టర్ పూర్తి పరిశీలన చేయాలని, తోటకూరపాలెం కేజీబీవీ స్కూల్ విద్యార్థినిలు ప్రతిరోజు ఎందుకు అస్వస్థతకు గురవుతున్నారో జిల్లా కలెక్టర్ పూర్తి సమాచారం తెలుసుకోకుండా కేజీబీవీలో ఫుడ్ పాయిజన్ కాలేదంటూ పత్రికా ప్రకటన ఇవ్వడం సరికాదని సిపిఎం పార్టీ నాయకులు పేర్కొన్నారు. జిల్లా మెజిస్ట్రేట్, జిల్లా కలెక్టర్ ఇంతమంది బాలికలు ప్రతిరోజు అస్వస్థతకి గురై వాంతులు విరోచనాలతో హాస్పటల్ పాలు అవుతుంటే ఏమాత్రం గిరిజన బాలికల ఆరోగ్యం పట్ల దృష్టి పెట్టకపోగా ఇటువంటి శోచనీయమైన ప్రకటనలు ఇవ్వడం బాలికల పట్ల బాధ్యతారహితంగా వ్యవహరించిన అధికారుల్ని కాపాడటమేనని వారు ఆరోపించారు. కేజీబీవీలో చదువుతున్న తోటకూరపాలెం బాలికల పట్ల జిల్లా కలెక్టర్ శ్రద్ధ వహించి వారి ఆరోగ్యాన్ని కాపాడే దిశగా ఫుడ్ పాయిజన్ కాలేదంటూ తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని, ప్రతీరోజు హాస్పిటల్లో జాయిన్ అవుతున్న బాలికలకు మెరుగైన వైద్యం అందించి వారి ప్రాణాలను కాపాడాలని సిపిఎం పార్టీ నాయకులు డిమాండ్ చేసారు.

## శృంగార వల్లభ స్వామి వారిని దర్శించుకున్న భక్తులు

**- వేదపండితుల ఆధ్వర్యంలో స్వామివార్కి ప్రత్యేక అలంకరణ**



**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం మండలం, తిరుపతి గ్రామంలో వేంచేసియున్న శ్రీశ్రీ శృంగార వల్లభ స్వామిని శనివారం వేలాది సంఖ్యలో భక్తులు దర్శించుకోవడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వాణాధికారి వడ్డి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రత్యేక దర్శనం టికెట్ల ద్వారా రూ.3,69,710/-, అన్నదాన విరాళాల ద్వారా రూ.1,27,613/ -లు, కేశఖండన ద్వారా రూ.8,800/-, తులాభారం ద్వారా రూ.1200/- లడ్డూ ప్రసాదాల ద్వారా రూ.38,370/- మొత్తం రూ.5,45,693/-లు స్వామివారికి ఆదాయం రావడం జరిగిందని తెలిపారు. వేద పండితులు ఆధ్వర్యంలో స్వామివారిని పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించడం జరిగింది. అలాగే దేవస్థానం తరపున ఉదయం పులిహోర ప్రసాదం పంపిణీ చేశారు. అనంతరం భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని, స్వామి వారి ప్రసాదం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో వేదపండితులు పెద్దింటి నారాయణాచార్యులు, పెద్దింటి పురుషోత్తమాచార్యులు, ఆలయ సిబ్బంది కృష్ణ, మోహనరావు, సత్యనారాయణ, ఇతర స్వచ్ఛంద సేవకులు, వేలాది సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## గడువోకుర్తి మాజీ సర్పంచ్ నాగేశ్వరరావు మృతి

**- నాలుగు సార్లు సర్పంచ్‌గా, మండల టిడిపి ఎస్‌టి సెల్ అధ్యక్షులుగా సేవలు**



**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** గడువోకుర్తి మాజీ సర్పంచ్ టిడిపి సీనియర్ నాయకుడు చలుమూర్తి నాగేశ్వరరావు శనివారం సాయంత్రం మృతి చెందారు. నాగేశ్వరరావు గత కొంత కాలంగా కిడ్నీవ్యాధితో బాధప డుతూ పెరాలసిస్ స్ట్రోక్ రావడ ంతో శనివారం రాజమహేంద్రవరం ఒక ప్రైవేట్ హాస్పిటల్ లో వైద్యం పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. నాగేశ్వరరావు గడువోకుర్తి పంచాయతీ సర్పంచ్ గా మూడు సార్లు ఎన్నికై ఎన లేని సేవలు అందించారని అలానే నాగేశ్వరావు కుమార్తె సీతామహాలక్ష్మి ఒక్కసారి సర్పంచ్‌గా సేవలు అందించడం జరిగిందని అలానే మండల టిడిపి ఎస్ టి సెల్ అధ్యక్షులుగా నాగేశ్వరరావు పని చేశారని టిడిపి నాయకులు అన్నారు.నాగేశ్వరావు పార్థీవదేహాన్ని ఎమ్మెల్యే శిరీష భాస్కర్ ఉచిత అంబులెన్స్ లో ఆయన స్వగ్రహం గొబ్బిలిమడుగు తీసుకు వచ్చి ఆదివారంఅంత్యక్రియలు నిర్వహించడం జరుగుతుందని వారిని కోల్పోవడం తెలుగుదేశం పార్టీకి గడువొకుర్తి పంచాయతీలో తీరని లోటని వారి ఆత్మకు శాంతి చేకూ రాలని వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని టిడిపి సీనియర్ నాయకులు దంతలూరి శివరామచంద్ర రాజు, మండల టిడిపి అధ్యక్షులు గొల్లపూడి పెద్దిరాజు, టిడిపి సీనియర్ నాయకులు మాజీ సొసైటీ అధ్యక్షులు గణజాల తాతారావు వ్యక్త పరిశారు.

# మన్యం బంద్‌ను విజయవంతం చెయ్యండి

**- ఆదివాసీ జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా అనిల్**



**కూనవరం,మేజర్‌న్యూస్ :** పారిశ్రామికవేత్తల సమావేశంలో షెడ్యూల్ ప్రాంతంలో ఎస్టీలు పెద్ద మొత్తంలో పెట్టుబడులు పెట్టలేరని ఎస్టీలను కించపరుస్తూ,1/70 భూ బాదలయింపు నిషేధ చట్టన్ని సవరణ చేయడానికి ఉన్నా అవకాశాలను అధ్యయనం చేయాలని,శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడు కలెక్టర్లకు సూచించడాన్ని నిరసిస్తూ ఈనెల 12 వ తారీఖున రాష్ట్రవ్యాప్త మన్యం బందుకు అన్ని వర్గాల వారు పాల్గొని జయప్రదం చేయాలనీ కోతులగుట్ట గ్రామంలో సోడే.ముత్తయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశం లో జేఏసీ రాష్ట్ర కార్యదర్శి కుంజా.అనిల్ పాల్గొని మాట్లాడుతూ 1/70 చట్టం అసెంబ్లీ పరిధిలోనిది కాదని,అది తెలియక ఎంతో బాధ్యతయుతమైన స్పీకర్ పదవిలో ఉండి ఆదివాసి చట్టాలపై తనకు అవగాహన లేదని చెప్పడం ఆదివాసీలు కొట్లలో పెట్టుబడులు పెట్టలేరని హేళనగా మాట్లాడటం ఆయన యొక్క సూక్ష్మ బుద్ధికి నిదర్శనం అని అన్నారు.లివెంటనే అయ్యన పాత్రుడు మా ఆదివాసీ సమాజానికి క్షేమాపణ చెప్పాలని ఈ క్రింది డిమాండ్స్ తో బంద్ కు పిలుపు నివ్వడం జరుగుతుంది.

-డిమాండ్లు :1.జీవో నెంబర్ 3స్థానంలో ఏజెన్సీ ప్రత్యామ్నాయ చట్టం తీసుకువచ్చి 100కు 100% ఉద్యోగాలు ఆదివాసులకు ఇవ్వాలి.

2.షెడ్యూల్ ప్రాంత చట్టాలపై అవగాహన లేని స్పీకర్ అయ్యన్న ఆదివాసీలను కించపరుస్తూ చేసిన వ్యాఖ్య లకు బేషరతుగా క్షమాపణ చెప్పాలి.

3. అసెంబ్లీ భవనం పక్కన వెంటనే ట్రైబల్ అడ్వైజరీ కౌన్సిల్ భవనం ఏర్పాటు చేయాలి.

4.రాజ్యాంగంలోని 5వ షెడ్యూల్ నియమాలను అనుసరించి షెడ్యూల్ ప్రాంతాల ఉద్యోగ నియామకల చట్టం చేయాలి.


5.ఐదు షెడ్యూల్ ప్రాంతంలో ఉద్యోగ నియామకాలకు సంబంధించి అన్ని శాఖలకు ఐటీడీఏ ల ద్వారా నోటిఫికేషన్లు జారీ చెయ్యాలి.

6.నాన్ షెడ్యూల్ గ్రామాలుగా ఉన్న 792 గ్రామాలను షెడ్యూల్ గ్రామాలుగా గుర్తించాలి.

7. రాజ్యాంగ ఉత్తర్వులు ద్వారా ప్రకటించిన మొత్తం షెడ్యుల్ ప్రాంతాన్ని రెండు మూడు ప్రత్యేక ఆదివాసి జిల్లాలుగా ప్రకటించాలి.

8.కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్టిలకు కేటాయించిన నిధులను దారి మళ్లించకుండా ఏస్టీలకే ఖర్చు చెయ్యాలని ప్రభుత్వని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు పాల్గొన్నారు.

## భీష్మ ఏకాదశి పర్వదినం సందర్భంగా భక్తులతో కిక్కిరిసిన శ్రీ సత్యదేవుని సన్నిధి





**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణస్వామి దేవస్థానంలో మాఘమాసం శనివారం మహా పర్వదినం భీష్మ ఏకాదశి వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకులు, అర్చకులు, తెల్లవారుజామున ఒంటిగంటకు అంతరాలయంలో ఉన్న శ్రీ స్వామి, అమ్మవారిని సుప్రభాత సేవతో మేల్కొల్పి, పంచామృతాలతో అభిషేకించి, ప్రత్యేక పూజలు నిర్వహించి, నూతన పట్టు వస్త్రములు ధరింపజేసి, వివిధ రకముల సుగంధ భరితమైన పూలతో సర్వాంగ సుందరంగా అలంకరించి, రెండు గంటలకు భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు. భీష్మ ఏకాదశి మహా పర్వదినం కావడంతో శుక్రవారం రాత్రి నుంచి అనేక ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో స్వామివారి సన్నిధికి విచ్చేశారు. రద్దీ దృష్ట్యా గమనించిన దేవస్థానం అధికారులు తెల్లవారుజాము ఒంటిగంట నుంచి వ్రతముల టికెట్లు ఇవ్వడం ప్రారంభించారు. శ్రీ స్వామివారి వ్రతం దర్శనార్థం విచ్చేసిన భక్తులకు వ్రత మండపాలు దర్శనం క్యూ లైన్‌లు కిక్కిరిసాయి. ఏకాదశి సందర్భంగా ఆలయ ప్రాంగణం అంతా వివిధ రకముల పుష్పములతో సర్వాంగ సుందరంగా అలంకరించారు. భక్తులు తిలకించేందుకు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా దేవస్థానం చైర్మన్ ఐవి రోహిత్, ఈవో వీర్ల సుబ్బారావు, ఏఈఓ లు, దేవస్థానం అధికారులు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ భక్తులకు దర్శనం క్యూలైన్లో మంచినీళ్లు ఏర్పాటు చేశారు. అలాగే భక్తులకు ఎక్కడికి అక్కడే అన్ని సదుపాయాలు దేవస్థానం ఈవో వీర్ల సుబ్బారావు దగ్గర ఉండి భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూసుకున్నారు.

## ఘనంగా భీష్మ ఏకాదశి వేడుకలు



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** నియోజకవర్గంలో పలు గ్రామాల్లో శనివారం భీష్మ ఏకాదశి పండుగ వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా జగ్గంపేటలో ఉన్న మెయిన్ సెంటర్లో ఉన్న యూరు అభయ ఆంజనేయ స్వామి దేవాలయాలు వద్ద శనివారం ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు భజన నిర్వహించారు.

అనంతరం రాజమండ్రి రోడ్‌లో ఉన్న అభయాంజనేయ స్వామి వారి ఆలయం వద్ద జగ్గంపేట తోపుడుబండ్ల వర్తక సంఘం వారి ఆధ్వర్యంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు అదేవిధంగా జగ్గంపేట మండలం మల్లిపాక గ్రామంలో ఈ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఆలయ కమిటీ చైర్మన్ ఉమాపతి ' ఈ కార్యక్రమంలో వివిధ పార్టీ నాయకులు జగ్గంపేట మాజీ శాసనసభ్యులుజ జ్యోతుల చంటిబాబు సంఖ్యలో పాల్గొన్నారు. సాయంత్రం భారీ బాణసంచాతో పాటు పలు సంస్కృతి కార్యక్రమాలు నిర్వహించారు. అలాగే కిర్లంపూడి మండలం బూరుపూడిలో శ్రీ అభయాంజనేయ స్వామి వారి 39వ జాతర మహోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త కర్నాకుల పెద్దకాపు ఆధ్వర్యంలో సుమారు 28 రకాల సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు స్వామివారిని దర్శించుకున్న అందుకు ఉదయం నుంచి అధిక సంఖ్యలో భక్తులు విచ్చేశారు . జగ్గంపేట సీఐ వై ఆర్ కే శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎటువంటి వాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు నిర్వహించారు. దీనిలో భాగంగానే ఆలయ కమిటీ సభ్యులు సిఐ శ్రీనివాసును ఘనంగా సత్కరించారు.

# రాజ్యాంగ పరిరక్షణకు న్యాయవాదులు నడుం బిగించాలి

**- సుప్రీంకోర్టు న్యాయవాది, ఐఎల్ఏ జాతీయ అధ్యక్షులు చింతల శ్రీకాంత్**






**కాకినాడ, మేజర్ న్యూస్ :** రాజ్యాంగ అమలులో పాలకుల నిర్లక్ష్య వైఖరి కారణంగా రాజ్యాంగ పరిరక్షణలో న్యాయవాదులు నడుం బిగించాలని సుప్రీంకోర్టు న్యాయవాది ఐఎల్ఏ జాతీయ అధ్యక్షులు చింతల శ్రీకాంత్ పిలుపునిచ్చారు. ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ జిల్లా సమావేశం కాకినాడ కోర్టుల ప్రాంగణంలో శనివారం జరిగింది ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీకాంత్ హాజరై మాట్లాడుతూ రాజ్యాంగ స్ఫూర్తిని సమాజానికి అందించడంలో పాలకులు విఫలమయ్యారన్నారు. ఐఎల్ఏ రాష్ట్ర అధ్యక్షులు జి.శాంత కుమార్ మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలు సామాజిక సమస్యల పరిష్కారం దిశగా ఐఎల్ఏ కృషి చేస్తుందన్నారు. ఎన్టీఆర్ హెల్త్ యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ బాబ్జి మాట్లాడుతూ సామాన్యులకు మెరుగైన న్యాయం అందించేందుకు న్యాయవాదులు కృషి చేయాలన్నారు. సభకు అధ్యక్షత వహించిన న్యాయవాది టి.పృథ్వీరాజ్ మాట్లాడుతూ న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం సంక్షేమం కోసం ఐఎల్ఏ కృషి చేస్తుందన్నారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు ముత్తింటి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ ప్రజలలో చట్టాల పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు జవహర్ అలీ, పిల్లి శ్రీనివాస్, జయలక్ష్మి, పితాని శ్రీనివాస్, సయ్యద్ సాలార్, ప్రసన్నకుమార్, జేవి రమణ, సునీత తదితరులు పాల్గొన్నారు.

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా టి.పృథ్వీరాజ్

ఇండియన్ లాయర్స్ అసోసియేషన్ ఐఎల్ఏ జిల్లా సమావేశంలో జిల్లా నూతన కమిటీని రాష్ట్ర అధ్యక్షులు జి.శాంత కుమార్ నియమించారు. ఐఎల్ఏ ఉమ్మడి జిల్లా అధ్యక్షునిగా టి.పృథ్వీరాజ్, జిల్లా ప్రధాన కార్యదర్శిగా పితాని వెంకటేశ్వరరావు, జిల్లా ఉపాధ్యక్షులుగా కోలా శ్రీహరిరావు, కార్యదర్శిగా వందే విజయ రాజ్‌కుమార్, కోశాధికారిగా జేవీ రమణ లతో కార్యవర్గాన్ని నియమించారు.

## ఎస్‌కెకెఎం జూనియర్ కళాశాలలో సిల్వర్ జూబ్లీ

**- కళాశాల ఛైర్మన్, డైరెక్టర్ల ఆధ్వర్యంలో పలువురికి సన్మానం**




**పెద్దాపురం రూరల్, మేజర్ న్యూస్ :** పెద్దాపురం పట్టణంలో గల ప్రముఖ విద్యా సంస్థ శ్రీ శ్రీనివాసా విద్యా సంస్థల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్‌కెకెఎం జూనియర్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) 25 సం.లు పూర్తి అయిన సందర్భంగా కళాశాల ఛైర్మన్ మరియు డైరెక్టర్లు ఆధ్వర్యంలో సిల్వర్ జూబ్లీ కార్యక్రమం శనివారం అత్యంత వైభవంగా జరిగింది.

ఈ కార్యక్రమానికి కళాశాల ప్రారంభంలో ఫస్ట్ బ్యాచ్ అయిన 15 మంది పూర్వ విద్యార్థులలో పలువురు పాల్గొని ప్రస్తుత జూనియర్, డిగ్రీ విద్యార్థులకు మోటివేషన్ ఉపన్యాసం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ కుంచె చినబాబు, ప్రిన్సిపల్ విరియాల చక్రవర్తి, డైరెక్టర్లు చక్రం, యేసుబాబు, బాబూరావు, మధుసూదనరావులు మాట్లాడుతూ ఫస్ట్ బ్యాచ్‌లో 15 మంది విద్యార్థులలో 9 మంది వివిధ ప్రభుత్వ ఉద్యోగాలలో వివిధ హోదాలలో ఉండడం తమకెంతో గర్వకారణంగా ఉందని, వారిలో తూర్పుగోదావరి జిల్లా సివిల్ జడ్జిగా జి.స్రవంతి, సబ్ ఇన్‌స్పెక్టర్‌గా చినస్వామి, కాగ్‌లో సీనియర్ ఆడిటర్‌గా ఎస్.సత్యనారాయణ, ఎన్.చిన్నారావు, ఎం.ఎస్.ఎస్.మూర్తి, పి.శివఫణికుమార్‌లు రైల్వేలో ఉద్యోగులుగా, వి.శివశంకర్ ఉపాధ్యాయులుగా, పలువురు సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లుగా, సచివాలయ ఉద్యోగులుగా, బ్యాంక్ అధికారులుగా వివిధ హోదాలలో ఉన్నారని వారు తెలిపారు. 25 సం.ల సిల్వర్ జూబ్లీ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో ముఖ్య అతిధిగా ప్రముఖ కవి, విశ్రాంత తెలుగు లెక్చరర్ కృష్ణబాబు హాజరై విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.

అనంతరం కళాశాల ఛైర్మన్, డైరెక్టర్లు ఆధ్వర్యంలో ముఖ్య అతిధులు కృష్ణబాబును, పూర్వ విద్యార్థులను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది రామకృష్ణ, రోకళ్ళ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

## అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రేషన్ తప్పనిసరి

**ఏలేశ్వరం, మేజర్ న్యూస్ :** ఏలేశ్వరం మండలంలో ప్రతి రైతు అగ్రి స్టాక్ ఫార్మర్ రిజిస్ట్రేషన్‌లో నమోదు చేసుకొని రిజిస్ట్రేషన్ నెంబర్ పొందవలసిందిగా మండల వ్యవసాయ అధికారి బి జ్యోతి కోరారు.

శనివారం ఆమె స్థానిక విలేకరులతో మాట్లాడుతూ అగ్రి స్టాక్ అనేది రైతులకు ప్రభుత్వ ప్రయోజనాలు మరియు సేవలను పొందడంలో సహాయపడే ఒక వ్యవస్థ అన్నారు. ఇది భారతదేశ మరియు రాష్ట్ర వ్యవసాయ రంగాన్ని డిజిటలైజ్ చేయడంలో కీలక భాగంగా ఉంటుందన్నారు.ప్రభుత్వ పథకాలు అనగా పీఎం కిసాన్ మొదలగు వాటిలో లబ్ధిదారులుగా ఉండాలంటే ఫార్మర్ రిజిస్ట్రేషన్ అనేది తప్పనిసరి. ఇందుకోసం ఏలేశ్వరం మండల రైతులు మీ రైతు సేవ కేంద్రాల్లో వెళ్లి వెంటనే నమోదు చేసుకోవాల్సిందిగా ఆమె విజ్ఞప్తి చేశారు.

## 5 లీటర్లనాటు సారాతో వ్యక్తి అరెస్టు

**రాజవొమ్మంగి, మేజర్ న్యూస్ :** మండలంలోని మొల్లిమెట్ల గ్రామ శివారు 5 లీటర్ల నాటు సారా తరలిస్తుండగా తమకు వచ్చిన సమాచారం మేరకు అదే గ్రామానికి చెందిన ఆదినారాయణ అనే వ్యక్తి నుండి 5 లీటర్ల సారానీ స్వాధీనం చేసుకుని అ వ్యక్తిని అరెస్టు చేసి రిమాండ్‌కి తరలిస్తున్నట్లు రాజవొమ్మంగి ఎస్ఐ నరసింహమూర్తి తెలిపారు.

సూర్య
తూర్పుగోదావరి
ఆదివారం,
9 ఫిబ్రవరి 2025


## మర్రిపాక వీరాంజనేయ స్వామిని, బూరుగుపూడి అభయాంజనేయ స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ



**జగ్గంపేట, మేజర్ న్యూస్ :** భీష్మ ఏకాదశి పురస్కరించుకుని జగ్గంపేట మండలం మర్రిపాక వీరాంజనేయ స్వామి వారి దేవస్థానంలో అంగరంగ వైభవంగా జాతర మహోత్సవాలు జరుగుతున్నాయి. కిర్లంపూడి మండలం బూరుగుపూడి లోని అభయాంజనేయ స్వామి దేవస్థానంలో భీష్మ ఏకాదశి పురస్కరించుకుని వైభవంగా జాతర మహోత్సవాలు జరుగుతున్నాయి . ఈ రెండు దేవస్థానంలను జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు జ్యోతుల నెహ్రూ దర్శించుకుని స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బూరుగుపూడి అభయాంజనేయ స్వామి దేవస్థానం కమిటీ సభ్యులు, మర్రిపాక వీరాంజనేయ స్వామి కమిటీ సభ్యులు నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## శ్రీ సత్యదేవుని నిత్య అన్నదాన పథకానికి రూ.1,01,116లు విరాళం



**అన్నవరం, మేజర్ న్యూస్ :** కాకినాడ జిల్లా అన్నవరం ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ వీర వెంకట సత్యనారాయణ స్వామివారి దేవస్థానం ఆధ్వర్యంలో ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న నిత్య అన్నదాన పథకానికి విశాఖపట్నం జిల్లా గాజువాక వాస్తవ్యలు ఎమ్.వీరునాయుడు, అప్పలనరసమ్మ దంపతులు రూ.1,01,116లు విరాళంగా దేవస్థానం ఈవో వి.సుబ్బారావుకు అందజేశారు. దీనిపై వచ్చే వడ్డీతో మే 17వ తారీఖున ఎమ్.వీరునాయుడు, అప్పలనరసమ్మ దంపతులు పేరు మీద అన్నదానం జరిపించాలని దాత కోరారు. దాతను దేవస్థానం అధికారులు అభినందించారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ దామోర్ల కృష్ణారావు పాల్గొన్నారు.

# బిజెపి చరిత్రలో చాలా ఘన విజయం

**- ఢిల్లీలో 47 అసెంబ్లీ సీట్లు రావడంపై బిజెపి నేతల హర్షం**
**- కాకినాడ నగరంలో విజయోత్సవాలు**



**కాకినాడ, మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా కాకినాడ సిటీ బానుగుడి జంక్షన్ నందు సెంట్రల్ మండలం కాకినాడ సిటీ కన్వీనర్ గట్టి సత్యనారాయణ ఆధ్వర్యంలో భారీ ఎత్తున బాణాసంచా కాల్చి బిజెపి నేతలు విజయోత్సవాలు జరుపుకున్నారు. రహదారిపై వెళ్తున్నవారికి స్వీట్లు పంచుతూ ప్రజలతో ఆనందం వ్యక్తం చేశారు. ఢిల్లీలో 26 సంవత్సరాల తర్వాత మరల అధికారం రావటం హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు గట్టి సత్యనారాయణ మాట్లాడుతూ బిజెపి చరిత్రలో చాలా ఘన విజయం, ఢిల్లీలో 47 అసెంబ్లీ సీట్లు రావడం అఖండ విజయం అని అన్నారు. రాబోయే రోజుల్లో తెలంగాణ గాని కర్ణాటక గాని తమిళనాడులో కూడా బిజెపి విజయకేతనం ఎగరవేసే రోజు వస్తుందని అన్నారు. రాష్ట్ర మీడియా అధికార ప్రతినిధి యెనిమిరెడ్డి మాలకొండయ్య మాట్లాడుతూ ఢిల్లీలో బిజెపి గెలుపు 47 అసెంబ్లీ స్థానాల రావటం ఇది బిజెపి ఘన విజయం అన్నారు. ఢిల్లీలో బిజెపి గెలుపు కాంగ్రెస్ పార్టీ పునాదులు గల్లంతు అని అన్నారు. బిజెపి దెబ్బకి ఆప్ పార్టీ పటాపంచలు అయిందని అన్నారు. ఎస్సీ మోర్చా నాయకుడు ఏడిద కృష్ణ మాట్లాడుతూ ఆఫ్ పార్టీ అధ్యక్షులు అరవింద్ కేజ్రీవాల్ టాక్స్ పేయర్స్ కట్టిన మనీతో శీషమహల్ ప్యాలెస్ నిర్మించుకున్నాడు, అలానే అరవింద్ కేజ్రీవాల్ లిక్కర్ స్కామ్‌లో జైలుకు వెళ్ళటం, మనీష్ సిసోడియా డిప్యూటీ సీఎం జైలుకు వెళ్ళడం, వాళ్ళ అవినీతి పాలనకు ఢిల్లీ ప్రజలు ఓటుతో సరైన గుణపాఠం చెప్పారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మరియు ఆమ్ ఆద్మీ పార్టీ రెండూ దేశద్రోహుల పార్టీలు అని అన్నారు. ఢిల్లీలో కాంగ్రెస్ సమాజ్‌వాది పార్టీ ముస్లింలను ఓటు బ్యాంకుగానే చూసుకుంది కానీ వారికి ఎలాంటి అభివృద్ధి జరగనియ్యలేదు కానీ మా బిజెపి ప్రభుత్వం అందరి సంక్షేమం కోసం నిరంతరం బిజెపి మోడీ ప్రభుత్వం కేంద్రంలో పని చేస్తుంది, ఢిల్లీలో మైనార్టీ అక్కచెల్లెమ్మలు అన్నదమ్ములు బిజెపికి పట్టం కట్టడం హర్షం వ్యక్తం చేస్తున్నాం, ఇదివరకు కాంగ్రెస్ టైంలో 500 లోక్‌సభ స్థానాలకి 400 స్థానాలు లోక్‌సభ సీట్లు వచ్చాయి, ఇప్పుడు 2029 ఎలక్షన్ కి మేము కూడా 460 సీట్లు ప్రజలందరూ బిజెపికే ఓటేస్తారని అన్నారు. ప్రతిఒక్క మైనార్టీ అక్క చెల్లెమ్మకు మైనార్టీ అన్నదమ్ములకు భారతీయ జనతా పార్టీకి ఓటేసిన ప్రతి ఒక్కరికి కూడా పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుకుంటున్నామని అన్నారు ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన కార్యదర్శి కొక్కిలిగడ్డ గంగరాజు, పెద్దలు పెండం బాబ్జి, ముసలిగంటి సురేష్, గౌతు చిన్న, వంగూరి పవన్ కుమార్, కొడాలి వీర ప్రతాప్, పైడిమల్ల చెరియన్, ఆకుల ధర్మారావు, దొడ్డి వీరేంద్ర, శివ, రాజ్ కుమార్, మధుసూదన్, కాదా మూర్తి, గూడూరు పద్మ, దేవి, బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖర్‌కు మద్దతు తెలిపిన ఎమ్మెల్యే ముప్పిడి




**కొవ్వూరు, మేజర్ న్యూస్ :** గత ప్రభుత్వం ప్రతి ఏటా జాబ్ క్యాలెండర్ విడుదల చేసి నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పిస్తానని యువతను మోసగించిందని కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు. శనివారం కొవ్వూరు పట్టణంలోని హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ నందు, మరియు శ్రీ అభ్యాస హై స్కూల్ నందు, ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మొదటి ప్రాధాన్యత ఓటు ఎన్డీఏ కూటమి బలపరిచిన పేరాబత్తుల రాజశేఖర్ కు వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ఖజానా ఖాళీ చేసి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టేసిందని అన్నారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ముందుకు సాగుతుందని ఆర్థిక లోటును భర్తీ చేస్తూ రాష్ట్ర అభివృద్ధి లక్ష్యంగా పనిచేస్తుందన్నారు, మే,జూన్ నాటికి తల్లికి వందనం, మెగా డీఎస్సీ, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పథకాలను అమలు చేసేందుకు కృషి చేయడం జరుగుతుందన్నారు. 7 ఎమ్మెల్సీ ఎన్నికల్లో పేరా బత్తుల రాజశేఖర్ గెలుపు కు కృషి చేయాలని మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖర్ కు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సూరపనేని చిన్ని, తెలుగుదేశం నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్, ఎమ్మెల్సీ ఎన్నికల అబ్జర్వర్ గొర్రెల శ్రీధర్, కోటిని బాలాజీ, క్లస్టర్ ఇన్చార్జ్ పెనుమాక జయరాజు, హెూలీ ఏంజెల్స్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ కరస్పాండెంట్ నెల్సన్ అంటోనీ, శ్రీ అభ్యాస స్కూల్ ప్రిన్సిపాల్ రఘురాం, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఢిల్లీలో భాజపా విజయంతో పిఠాపురంలో సంబరాలు



**పిఠాపురం,మేజర్‌న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల ఫలితాల్లో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంతో పిఠాపురం నియోజకవర్గ భారతీయ జనతా పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేశారు. పిఠాపురం స్థానిక సౌగందీ సెంటర్లో బాణా సంచా కాల్చి ర్యాలీ నిర్వహించారు. స్వీట్లు పంచి, సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...
దేశ రాజధాని ఢిల్లీలో జరిగిన ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ విజయకేతనం ఎగురవేసిందని, దేశ ప్రధాని నరేంద్ర మోడీ సారధ్యంలోని భారతీయ జనతాపార్టీ హస్తినలో తిరుగులేని శక్తిగా అవతరించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం పట్టణ అధ్యక్షులు ఓలేటి వెంకటేశ్వరరావు, స్టేట్ కౌన్సిల్ నెంబర్ వాసంశెట్టి శ్రీనివాస్, బిళ్ళ కుర్తి రామేశ్వర్ రెడ్డి, బుర్రి మురళీధర్ రావు, పసుపులేటి సత్యనారాయణ, యు. కొత్తపల్లి అధ్యక్షులు శేషు, యాళ్ల కృష్ణారావు, అడ బాల వీర మోహన్ రావు, గరగా వీరబాబు, కర్రి అన్నవరం, దొడ్డి లక్ష్మీనారాయణ, బండే శ్రీనివాస్ మరియు ఇతర భాజపా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఏవి నగరంలో అత్యంత వైభవంగా కళ్యాణ శ్రీనివాసుని కళ్యాణం





**తొండంగి, మేజర్ న్యూస్ :** తుని నియోజకవర్గం తొండంగి మండలం ఏ.వీ. నగరం గ్రామంలో శ్రీదేవి భూదేవి సమేత శ్రీ కళ్యాణ వేంకటేశ్వరస్వామి దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యుడు యనమల రామకృష్ణుడు విజయలక్ష్మి దంపతులు కళ్యాణ కర్తలుగా ఆ దేవదేవుని దివ్య కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా రెండోరోజు అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకునికి శాస్త్రోక్తంగా పూజా కార్యక్రమాలు జరిగాయి. శ్రీవారికి సుప్రభాత సేవతో రెండవ రోజు కార్యక్రమాలు గోవింద నామస్మరణల నడుమ అత్యంత అట్టహాసంగా జరిగాయి. 108 అష్టోత్తర శతకలశ, మహాసంప్రోక్షణ, లక్ష తులసీ పూజలు వేదపండితుల వేద ఘోష నడుమ జరిగాయి. అలాగే శ్రీ సత్యనారాయణస్వామి వ్రతాలు శాస్త్రోక్తంగా జరిగాయి. అనంతరం యనమల దంపతులు మహానారాయణ హెూమాన్ని జరిపారు. ఆతర్వాత శ్రీ దేవీ భూదేవి సమేతుడయిన కళ్యాణ వేంకటేశ్వరస్వామివార్లను సుగంధ పుష్పాలంకరణతో ఉత్సవమూర్తులను మంగళవాయిద్యాలతో తోడ్కొని వచ్చిన వేదపండితులు కళ్యాణ వేదికపై ప్రతిష్ఠించారు. కళ్యాణ కర్తలయిన యనమల దంపతులతో పూజాకార్యక్రమాలు నిర్వహించి కళ్యాణ తంతును పూర్తిచేసారు.

అశేష భక్తజనుల గోవింద నామస్మరణతో ఆధ్యాత్మిక నగరంగా ఏ.వీ.నగరం మార్మోగింది. జిల్లా ప్రముఖుల ఆగమనంతో ఏ.వీ. నగరం పులకరించింది. కార్మికశాఖ మంత్రి వాసంశెట్టి సుభాష్, కాకినాడ ఎంపీ ఉదయ్ శ్రీనివాస్, ఎమ్మెల్యేలు పంతం నానాజీ, బండారు సత్యానందరావు బ్రహ్మోత్సవాలకు వచ్చి కళ్యాణ వెంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. మరోవైపు తుని నియోజకవర్గం నలుమూలల నుంచి తరలివచ్చిన యనమల అభిమానులతో ఏవీ నగరం ప్రదాన వీధులు కిక్కిరిసిపోయాయి.

బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని విద్యుత్ కాంతులతో ఏవీ నగరం శోభాయమానంగా దగదగలాడింది. స్వామి వారి కళ్యాణం అనంతరం మహాఅన్నసమారాధన జరిగింది. అంచనాలకు మించి భక్తజనులు రావడంతో ఎవరికి ఇబ్బంది లేకుండా సాయంత్రం 4 గంటల వరకు అన్నసమారాధన కొనసాగింది. సాయంత్రం రథోత్సవం భక్తుల కోలాహలం నడుమ పురవీధుల గుండా జరిగింది. కోలాట ప్రదర్శనలు, తప్పెట గుళ్ళు వంటి సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.

## ఎమ్మెల్సీ ఎన్నికలపై టిడిపి పార్టీ కార్యకర్తల సమావేశం



**రౌతులపూడి, మేజర్ న్యూస్ :** ప్రత్తిపాడు శాసనసభ్యురాలు శ్రీమతి వరుపుల సత్య ప్రభ రాజా ఆదేశాల మండల కేంద్రమైన రౌతులపూడిలో శ్రీ భవాని కన్వెన్షన్ హాల్ లో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలపై తెలుగుదేశం పార్టీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ సాధారణ ఎన్నికల తరువాత వచ్చిన ఈ ఎన్నికలు రిఫరెండం వంటివని అన్నారు. కూటమి ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరికీ తెలియజే యలన్నారు. కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖరం మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజారిటీతో విజయం అందించేందుకు మనమందరం కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎన్డీయే కూటమి శ్రేణులు, అధిక సంఖ్యలో పట్టభద్రులు పాల్గొన్నారు.

## ఈనెల 10 నుండి 17వ తేదీ వరకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీ

**కాకినాడ, మేజర్‌న్యూస్ :** నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రల పంపిణీని ఈనెల పదో తారీకు నుండి 17 తారీకు వరకు నిర్వహించనున్నట్లు జిల్లా వైద్య శాఖాధికారి డా. జె.నరసింహ నాయిక్ తెలిపారు. కాకినాడ జిల్లాలో మొదటి సంవత్సరం నుండి 19 సంవత్సరాలు వయస్సుగల సుమారు 4,73,293 బాల బాలికలకు ఈ మాత్రలను ఉచితంగా అందిస్తున్నట్లు తెలియజేశారు. అన్ని అంగన్వాడీ కేంద్రాలలో, అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేట్ పాఠశాలలు, జూనియర్ కళాశాలలు, ఐటిఐ, పాలిటెక్నిక్, నర్సింగ్, అదేవిధంగా మొదటి సంవత్సరం చదువుతున్న డిగ్రీ, ఇంజనీరింగ్ మరియు మెడికల్ కళాశాలల విద్యార్థిని విద్యార్థులకు మరియు పాఠశాలకు వెళ్లని పిల్లలకు కూడా మాత్రల పంపిణీకి జిల్లా యంత్రాంగం ఏర్పాట్లు చేసిందన్నారు. 1-2 సంవత్సరములు గల పిల్లలకు సగం మాత్ర మరియు 2-19 సంవత్సరముల వయస్సు గల పిల్లలకు ఒక మాత్రను మాత్రమే ఇవ్వావలని తెలిపినారు.

1-5 సంవత్సరములు గల పిల్లలకు మాత్రను నీటిలో పొడిచేసి ఇవ్వాలని మిగిలినవారు పూర్తి మాత్రను మధ్యాహ్నం భోజనం చేసిన అరగంట తర్వాత చప్పరించేలా చూడాలని తెలియచేసారు. మిడ్-డే-మీల్ స్టాఫ్ కూడా ఈ మాత్రలు ఉచితంగా ఇవ్వబడునని తెలియ చేశారు. అంతేకాక ముఖ్యమైన బస్ స్టాండ్, రైల్వే స్టేషన్ మరియు గుడి ప్రాంగణాలలో ఏర్పాటు చేయబడిన బూత్‌ల వద్ద కూడా నులిపురుగుల నివారణా మాత్రలు ఉచితంగా ఇవ్వబడునని తెలియచేశారు. ఈ మాత్రను వేసుకోవడం వల్ల నులిపురుగుల నివారణతోపాటు పిల్లల్లో వచ్చే రక్తహీనతను నివారించవచ్చని తెలిపారు.

కావున ది.10.02.2025న ఏ కారణం వల్లనైనా మాత్రను వేసుకోకపోతే తర్వాత అనగా ది.17.02.2025 తప్పనిసరిగా వేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమాన్ని విద్యాశాఖ, శిశు సంక్షేమ శాఖ, పంచాయతీ రాజ్, జిల్లాపరిషత్ మరియు ఇతర లైన్ డిపార్ట్మెంట్ల సహకారంతో నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ మాత్రను చప్పరించడం వలన ఎటువంటి దుష్పరిణామాలు కలుగవని తెలిపారు.

## కుంభమేళా ప్రత్యేక రైలును ప్రారంభించిన ఎంపీ ఉదయ్ శ్రీనివాస్





**కాకినాడ, మేజర్ న్యూస్ :** కాకినాడ ఎంపీ తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్ ప్రత్యేక చొరవతో ఏర్పాటుచేసిన కాకినాడ-ప్రయాగ్ రాజ్ ప్రత్యేక రైలును శనివారం కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్లో ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ జెండా ఊపి ప్రారంభించారు. కాకినాడ జిల్లా ప్రజల సౌకర్యార్థం మహా కుంభమేళాకు అదనపు ప్రత్యేక రైలు ఏర్పాటు చేయాలని ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కేంద్ర రైల్వేశాఖ మంత్రికి చేసిన విజ్ఞప్తి మేరకు ప్రత్యేక రైలు ఏర్పాటు చేసిన సంగతి విదితమే. కాగా శనివారం మధ్యాహ్నం ఎంపీ ఉదయ్ శ్రీనివాస్ కాకినాడ టౌన్ రైల్వే స్టేషన్ చేరుకుని రైల్వే అధికారులు, ప్రయాణికుల సమక్షంలో జెండా ఊపి రైలును ప్రారంభించారు, అనంతరం కాకినాడ నుండి సామర్లకోట వరకు స్లీపర్ బోగిలో ప్రయాణించి ప్రయాణికులతో మాట్లాడి కుంభమేళాలో పుణ్య స్థానాలు ఆచరించి క్షేమంగా తిరిగి రావాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా ఎంపి ఉదయ్ శ్రీనివాస్ కుంభమేళకు వెళ్తున్న భక్తులకు పండ్లు, బిస్కెట్లు, వాటర్ బాటిళ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ తుమ్మల బాబు, ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ లాజర్ బాబు, నాయకులు నున్న దొరబాబు, మాదేపల్లి శ్రీనివాస్, రావు అక్షయ్, నాగేశ్వరావు, ధనబాబు, మనోజ్, వరప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## అంతర్వేది ఏకాదశి సందర్భంగా అన్నవరప్పాడు వెంకన్న ఆలయంలో భక్తుల రద్దీ

**- జిల్లా సహకార ఆడిట్ అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్, శారదప్రసన్నా దేవి దంపతులచే అన్న ప్రసాద వితరణ**





**పెరవలి, మేజర్ న్యూస్ :** అన్నవరప్పాడు గ్రామంలో 16వ నెంబరు జాతీయ రహదారి ప్రక్కన వేంచేసిన శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయానికి అంతర్వేది ఏకాదశి సందర్భంగా ఫిబ్రవరి 8వ తేదీ శనివారం భక్తులు భారీ స్థాయిలో స్వామివారి దర్శనానికి విచ్చేశారు. తెల్లవారుజామున నాలుగు గంటల నుండి భక్తులు స్వామివారి ఆలయానికి దర్శనానికి తరలివచ్చారు. స్వామి వారికి అభిషేకం అనంతరం భక్తుల దర్శనానికి అనుమతిచ్చారు. ఉదయం 6 గంటల తర్వాత భక్తుల రద్దీ మరింత పెరిగింది. స్వామివారి దర్శనానికి సుమారు గంట సమయం పట్టింది స్వామివారి దర్శనానికి వచ్చిన భక్తులకు ఏలూరు జిల్లా సహకార ఆడిట్ అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ శారదప్రసన్న దేవి దంపతులచే ఉదయం 11 గంటల తర్వాత అన్నప్రసాద వితరణ ప్రారంభించారు. ఈ రోజు సుమారు 4000 మంది భక్తులు స్వామివారి అన్నప్రసాదాన్ని స్వీకరించారని స్వామివారి సన్నిధిలో ఈరోజు అన్నదానానికి ఏలూరు జిల్లా సహకార ఆడిట్ అధికారి ఆరిమిల్లి శ్రీనివాస్ శారదాప్రసన్న దేవి ఆరుమిల్లి నాగేశ్వరరావు కనకలక్ష్మి దంపతులు సహకారంతో భారీ అనుసమారాధన నిర్వహించామని ఆలయ ఈవో మీసాల రాధాకృష్ణ తెలియజేశారు. అంతర్వేది ఏకాదశి సందర్భంగా స్వామివారి దర్శనానికి భారీ సంఖ్యలో వచ్చిన భక్తులకు ఏ విధమైన అసౌకర్యం కలగకుండా ఆలయ సిబ్బంది జగన్ పులపర్తి బాబి ఈవో మీసాల రాధాకృష్ణ ఆధ్వర్యంలో చక్కటి ఏర్పాట్లు చేశారు.

# భక్త జనసంద్రంగా వాడపల్లి క్షేత్రం

**- భక్తవత్సలుడుకు భక్తుల నీరాజనాలు**





**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** కలియుగ వైకుంఠం కోనసీమ తిరుమల వాడపల్లి వెంకటేశ్వరస్వామివారికి శనివారం భక్తులు నీరాజనాలు సమర్పించారు. ఉదయం వేకువజామునే సుప్రభాత సేవ అనంతరం స్వామివారికి నీరాజనం మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు అర్చక స్వాములు అంగరంగ వైభవంగా నిర్వహించి తనంతరం భక్తులకు దర్శనాలు కల్పించారు. రాష్ట్ర నలుమూల నుండి కాలినడకన వచ్చిన భక్తులతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా డిప్యూటీ కమిషనర్ నల్లం చక్రధర్ రావు ఏర్పాటును పూర్తి చేసి పర్యవేక్షించారు.
ప్రసాద వితరణ, అన్నదానం నిర్వహించారు. ఆర్టీసీ అధికారులు సుదూర ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఏలేశ్వరం ఏలూరు, రాజమహేం ద్రవరం, గోకవరం, విజయవాడ, విశాఖపట్నం నుండి ప్రత్యేక బస్సులు నడిపారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండటంతో సౌకర్యాల విషయంలో భక్తులు ఇబ్బంది పడ్డారు. రాష్ట్రంలో నలుమూలల నుంచి స్వామి వారి దర్శనం కోసం లక్షలాదిగా భక్తులు తరలి వస్తుంటారు. భక్తుల అవసరాలకు తగిన విదంగా క్యూ లైన్‌లు, సౌకర్యాలు ఏర్పాటు చేయవలసిన సిబ్బంది వాటి గురించి పట్టించుకోవడం లేదని, భక్తుల రద్దీకి తగిన విదంగా ఏర్పాట్లు చేయాలని భక్తులు కోరుతున్నారు. శనివారం స్వామివారి ఆదాయం రూ.50 లక్షలు సమకూరింది. వచ్చిన భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా ఎస్సై ఎస్ రాము తన సిబ్బందితో ప్రతిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశారు.

## పేకాట శిబిరంపై పోలీసులు దాడి

**- నలుగురు అరెస్ట్**
**- రూ.30 వేలు స్వాధీనం**

**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** మండలంలోని తాడిపూడి గ్రామ శివారున పేకాట ఆడుతున్నారని సమాచారంతో పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో పేకాట ఆడుతున్న నలుగురు వ్యక్తులను అరెస్టు చేసి వారి వద్ద నుండి రూ.30,800లు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఏఎస్ఐ పెద్దిరాజు తెలిపారు.

# 27 ఏళ్ల తర్వాత ఢిల్లీ గడ్డపై బీజేపీ జెండా

**- మండల బిజెపి అధ్యక్షులు వెంకటేశ్వరరావు**

**ఆత్రేయపురం,మేజర్‌న్యూస్ :** దేశ రాజధాని ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ విజయం సాధించడంపై ఆత్రేయపురం మండల అధ్యక్షుడు యు.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి ఆదేశాల మేరకు జిల్లా అధ్యక్షుడు అడబాల సత్యనారాయణ సూచనలతో మండల కేంద్రం ఆత్రేయపురంలో స్థానిక కాలువ రేవనందు ఢిల్లీలో భారతీయ జనతా పార్టీ ఎన్నికలలో ఘనవిజయం సాధించిన సందర్భంగా స్వీట్లు పంచుతూ విజయోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వరరావు మాట్లాడుతూ దేశ రాజధాని ఢిల్లీలో ప్రజా పాలనకు పట్టంకట్టి బిజెపిని ఘనవిజయంగా గెలిపించిన ఢిల్లీ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేసారు. అదేవిధంగా 27 సంవత్సరాల తర్వాత మళ్లీ ఢిల్లీ గడ్డమీద బీజేపీ జెండా రెపరెపలాడిందని, ఆమ్ ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు చిత్తుగా ఓడిపోయాయని, ప్రజలు నీతికి నిజాయితీకి, మంచి పాలనకు ఓటు వేసి బిజెపిని గెలిపించారని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో బీజేవైఎం రాష్ట్ర కార్యదర్శి కాలాబత్తుల చిన్నారి, బిజెపి మండల మాజీ అధ్యక్షుడు నడుంపల్లి సుబ్బరాజు, బిజెపి నాయకులు అల్లు భాస్కరరావు, గూడవెల్లి రాంబాబు, తాడాల సుబ్రహ్మణ్యం, పడాల నాగేశ్వరరావు, అల్లు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.